Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 287 పేజీలు 8 వెల : 5 బుధవారం 15 ఏప్రిల్ 2026








## మహిళాబిల్లు, డి లిమిటేషన్‌పై

# కూటమి నేతల భేటీ

### నేడు చంద్రబాబు నివాసంలో కీలక సమావేశం

అమరావతి: మహిళాబిల్లు, డి లిమిటేషన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. ఉండవల్లిలోని నివాసంలో ఎన్డీఏ కూటమి పార్టీల అత్యున్నత స్థాయి సమావేశం బుధవారం సాయంత్రం జరగనుంది. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలతో పాటు జాతీయ స్థాయి ప్రాధాన్యం ఉన్న విషయాలపై కూడా చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమిలోని ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం, తదుపరి కార్యాచరణ , రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడనున్నారు. ఈ సమావేశం కేవలం సాధారణ భేటీ మాత్రమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ దిశానిర్దేశం చేసేలా ఉండబోతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో దీనిపై ప్రజల్లోకి వెళ్లాల్సిన విధానంపై నేతలు చర్చించనున్నారు. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం తీసుకోబోయే వినూత్న కార్యక్రమాలపై ఓ స్పష్టమైన రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయనున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంపై నేతలకు దిశానిర్దేశర చేయనున్నారు. ఉండవల్లిలోని నివాసంలో చర్చల అనంతరం, కూటమి అగ్రనేతలు అందరూ కలిసి మీడియా సమావేశం నిర్వహించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో కూటమి తీసుకున్న కీలక నిర్ణయాలను అధికారికంగా ప్రకటించనున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళా రిజర్వేషన్ వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చించేందుకు మూడు పార్టీల అగ్రనేతలు ఒకే చోట చేరడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ మధ్య జరిగే ఈ భేటీ భవిష్యత్తు రాజకీయ వ్యూహాలకు వేదిక కానుంది. రేపు సాయంత్రం జరిగే ఈ ఎన్డీయే భేటీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత కీలకం కానుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై కూటమి ప్రభుత్వం ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటుందోనని ఉత్కంఠగా మారింది.



2లో..

# సౌరశక్తితో విద్యుత్ ఆదా

### ఆదాయం కూడా తెచ్చి పెడుతుంది

స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



2లో..

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం

అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు

విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా



2లో..

కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక

నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న సమ్రాట్



## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా

ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు

ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా

రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



2లో..

దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు.

## రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం

గత ఐదేళ్లు అరచాక పాలన సాగించిన ఘనులు

ఇప్పుడేమో అభివృద్ధి మోకాలడ్డే యత్నాలు

మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి పార్థసారథి



2లో..

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు శిక్షణ

### ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్ర ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అద్భుతమైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారిలోని ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల బృందం ఎవరెస్ట్ అధిరోహణకు వెళ్లడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారని నారా లోకేశ్ తెలిపారు. సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏటా ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి, వారిని అన్నివిధాలా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఈ సాహస యాత్రకు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారిలో స్ఫూర్తిని నింపారు. శారీరక వైకల్యం అనేది ఓ సవాలు మాత్రమేనని, మనసులో కసి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన పనినైనా సాధించవచ్చని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ చేరుకోవడం ద్వారా ఈ విద్యార్థులు ప్రపంచానికి కొత్త సందేశాన్ని ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను కేవలం ఒకసారి గుర్తించి వదిలేయడం కాకుండా, వారిని నిరంతరం ప్రోత్సహించే వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం విద్యాశాఖ మరిన్ని సాహసోపేతమైన కార్యక్రమాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ బృందం నేపాల్‌లోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహించడానికి బయలుదేరడం ఏపీకే గర్వకారణమని, వీరు తిరిగి వచ్చే వరకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని వెల్లడించారు. సాధారణంగా ఇలాంటి సాహస యాత్రలు క్రీడాకారులు లేదా అనుభవం ఉన్నవారు చేస్తారని కానీ, సమగ్రశిక్ష విభాగం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేయడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని తెలిపారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### అప్రమత్తంగా ఉండాలని సీతక్క హెచ్చరిక



హైదరాబాద్: రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరుగుతోంది. ఉదయం 9 దాటితే బయటకు రావడం కష్టంగా మారింది. ఎండల్లో బయటకు రావొద్దని ప్రజలకు తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయటకు రావొద్దని పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. బయటకు వస్తే టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని దిశానిర్దేశం చేశారు. ఎండదెబ్బ ప్రమాదమని.. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అధికారులు గ్రామాలు, పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. అలాగే, ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు.



2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు

10 మంది కార్మికులు మృత్యువాత

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

పాట్నా:బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు. దీంతో తమ నాయకుడిని ఎన్నుకోవడానికి ఎన్డీయే శాసనసభ పక్షం సమావేశం అయ్యింది. కేంద్ర పరిశీలకుడిగా నియమితుడైన మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ సమావేశానికి హాజరు అయినట్లు సమాచారం.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

న్యూఢిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# సౌరశక్తితో విద్యుత్ ఆదా



అనకాపల్లి: సౌర శక్తి ద్వారా విద్యుత్ సమస్యను పరిష్కరించుకోగలమని సభాపతి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అధిక బిల్లులు వస్తున్నాయని బాధపడేవారు వెంటనే సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు నియోజకవర్గంలో 2000కుపైగా గృహాల్లో సోలార్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. వారు వాడుకోగా మిగిలిన విద్యుత్తు ఏపీ ట్రాన్స్‌కో తీసుకొని గృహ వినియోగదారులకు బిల్లు చెల్లిస్తుందన్నారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ఎ÷-లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. గంజాయి రవాణా పై ఉక్కు పాదం మోపుతున్నామన్నారు. ఆరు నెలల్లో పూర్తిగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. అలాగే వీధి రౌడీలను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా వైకాపా ఉన్మాదం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయిందని మంత్రి పార్థసారధి అన్నారు. అధికార మదంతో విర్రవీగిన వైసీపీ నేతలు, సామాన్యుల నుంచి ప్రతిపక్ష నేతల వరకు ఎవరినీ వదలకుండా వేధింపులకు గురిచేశారని రాజకీయ విశ్లేషకులు మండిపడుతున్నారని గుర్తు చేశారు. వైసీపీ సాగించిన ఈ 'ఉన్మాద రాజకీయాలు' చివరకు ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారాయని పౌర సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి పార్థసారధి గత ప్రభుత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో చట్టాన్ని గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచకాలు సృష్టించారు. ప్రతిపక్షాలపై భౌతిక దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం ద్వారా వారి గొంతు నొక్కారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించడంతో రాష్ట్రంలో అశాంతి రాజ్యమేలింది. ప్రజల ఆస్తులను కబ్జా చేయడం, ప్రకృతి వనరులను దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ నేతలు, రాష్ట్రాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారని అన్నారు. జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి..

గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తూ, ఆర్థికంగా దివాలా తీయించారు. మహిళలపై అసభ్యకర పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారు. మహిళలపై దాడులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం వారి బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. వైసీపీ అరాచకాలను భరించలేక ప్రజలు విసిగిపోయి మార్పు కోరుకున్నారు. కూటమి ప్రభుత్వం, అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని అన్నారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే



హైదరాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశంలో అతిపెద్ద

## ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్



ఖమ్మం:దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....

# ప్రపంచ-శాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజ్‌మెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలిసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా-ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. హ్మ్రూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. హ్మ్రూజ్ లో నౌకల రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్ధం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజువారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. హ్మ్రూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది.

# నాతవరంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అని నివాళి**

అనకాపల్లి: నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక



# జనాభా గణన-2027

**ఆత్మకూరు ఉత్తేజిత ప్రతినిధి**




జనాభా గణన-2027పై ఈనెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం:-జి.సుభద్రమ్మ (తహసిల్దార్).

. పాములపాడు మండలంలో జనాభా గణన-2027పై జిల్లా పరిషత్ హై స్కూల్లో, సూపర్వైజర్లకు, ఎన్యుమరేటర్లకు ఈనెల 15 నుండి 17 వరకు మొదటి బ్యాచ్, 21 నుండి 23 వరకు రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జి.సుభద్రమ్మ తెలియజేశారు. పాములపాడు మండలానికి సంబంధించి జనాభా గణాన-2027 సర్వేకు చార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్-జి.సుభద్రమ్మ, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ గా ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, అసిస్టెంట్ ఛార్జ్ ఆఫీసర్ గా డిప్యూటీ తహసిల్దార్- డి.పఠాన్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్ గా ఏ ఎస్ ఓ-తేజశ్రీ ని జిల్లా కలెక్టర్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ పాములపాడు మండలంలో జనాభా గణన సర్వే చేయడానికి సూపర్వైజర్లకు, ఎన్యూమరేటర్లకు మూడు రోజులపాటు స్వీయ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ శిక్షణ పాములపాడు జడ్పీ హైస్కూల్లో ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఉంటుందన్నారు. సూపర్వైజర్లుగా మండల అధికారులు ఒ సీనియర్ పంచాయతీ సిబ్బంది-14 మందిని తీసుకున్నట్టుగా, ఎన్యూమరేటర్లుగా సచివాలయ సిబ్బందిని-74 మందిని, ఫీల్డ్ ట్రైనర్లుగా ఇద్దరు టీచర్లను తీసుకున్నట్టుగా తెలియజేశారు. మొదటి బ్యాచ్ శిక్షణకు-45 మందిని, రెండవ బ్యాచ్ శిక్షలకు- 43 మందిని తీసుకున్నట్లు తెలియజేశారు. భారతదేశ జనాభా గణాన-2027 (ఫేస్-1) లో భాగంగా క్షేత్రస్థాయిలో నాణ్యమైన డేటా సేకరణే లక్ష్యంగా ఈ సిబ్బంది పనిచేస్తారన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు ఉత్తేజిత**

పాములపాడు: పాములపాడు మండలంలోని తుమ్మలూరు గ్రామంలో గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు తుమ్మలూరు గ్రామ సర్పంచ్ ప్రసాద్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరయ్యి న నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ అందరూ అంబేద్కర్ గారు ఆశించిన స్థాయికి ఎదగాలంటే ప్రతి ఒక్కరికి విద్యావసరమని విద్య అభ్యసించిన వారు జ్ఞానాన్ని తెలివితేటలను క్రమశిక్షణ అలవాటుగా నేర్చుకుంటారని అన్నారు. అనంతరం తుమ్మలూరు అంబేద్కర్ విగ్రహ కమిటీకి 14 సెంట్లు స్థలమును కేటాయించి ఎమ్మార్వో చేత పట్టాను మంజూరు చేయించి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒక చిన్నారి అమృత మాట్లాడుతూ కేటాయించిన స్థలంలో కొంత భాగంలో యువతకు మినీ లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు కోరగా ఎమ్మెల్యే ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కచ్చితంగా ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు



కార్యక్రమంలో సర్పంచు ప్రసాదు రావు ఎస్సై తిరుపాలు తెలుగుదేశం పార్టీనాయకులు రవీంద్రనాథ్ రెడ్డి తిమ్మారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆదర్శ యువజనం సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటస్వామి వెంకటేశ్వర్లు సంఘ పెద్దలు గ్రామ టిడిపి కార్యకర్తలు మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాత...యువతకు స్ఫూర్తి ప్రదాత డా. అంబేద్కర్.









**దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్.**

**మాల మహానాడు ఆధ్వర్యంలో 135 వ జయంతి వేడుకలు.**

**ర్యాలీలో భారీగా పాల్గొన్న మాల మహానాడు నాయకులు.**

**500 మందికి భోజన వసతి ఏర్పాటు**

**ఉత్తేజిత ప్రతినిధి:నందికొట్కూరు. ఏప్రిల్ 14 :**

స్వతంత్ర భారతావని సముద్ధరణ , సర్వ సమానత్వం కోసం తన ప్రణాళికలను రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్యాంగ దిక్సూచి నిస్వార్ధ ప్రజాసేవకు నిలువెత్తు సాక్ష్యం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని నందికొట్కూరు మాల మహానాడు తాలుకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక భరత్ కాంప్లెక్స్ నందు ఉన్న మాల మహానాడు కార్యాలయం నుండి మిడుతూరు రోడ్డు సమీపంలో గల ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు తాలూకా మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల సందర్భంగా భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మాల మహానాడు తాలూకా అధ్యక్షుడు పబ్బతి శివప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక రాజకీయ ఆర్థిక సాంఘిక సంక్షేమ హక్కుల రక్షణ చట్టంలో ప్రతి పౌరుడికి రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించారన్నారు. మానవ హక్కుల పరిరక్షకుడు సాంఘిక సమాధులపై పోరాడి విజయం సాధించిన ధీరుడు అన్నారు. మూఢచారాల నిచ్చెన మెట్ల కుల వ్యవస్థపై పోరాడి మనుధర్మ శాస్త్రాన్ని కాల్చివేసి , సమ సమాజ స్థాపనకు బౌద్ధ మతం స్వీకరించిన కలియుగ శక పురుషుడు అన్నారు. బోధించు, పోరాడు, సమీకరించు నినాదాలతో దళితుల చైతన్యం తెచ్చి రాజ్యాంగ రచన ద్వారా భారతీయ సమాజానికి స్వేచ్ఛ సమానత్వాలు ప్రసాదించిన మహా మనిషి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని తెలిపారు.సమ సమాజ నిర్మాత...యువతకు స్ఫూర్తి ప్రదాత..దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. అనంతరం మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలకు సహకరించిన దాతలకు పూలమాలవేసి శాలువ కప్పి అంబేద్కర్ చిత్రపటం తో కూడిన జ్ఞాపికను అందజేశారు. అంతేకాక నందికొట్కూరు నియోజవర్గంలో పనిచేస్తున్న పాత్రికేయలకు సైతం మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మాల మహానాడు ఆధ్వర్యంలో దాదాపు 500 మందికి భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు తాలూకా ఉపాధ్యక్షులు నల్లమల్ల పుల్లన్న, నందికొట్కూరు మాల మహానాడు సీనియర్ నాయకులు దామోరాకుల రాజు, మాల మహానాడు సలహాదారుడు సగినేల భక్షాలు, కొత్తపల్లె మాల మహానాడు నాయకులు కదిరి సునీల్, నందికొట్కూరు మాల మహానాడు నాయకులు పాలమ్రి నాగరాజు, అమర్ సొసైటీ అధ్యక్షులు చెరుకు రవికుమార్, మిడుతూరు మాల మహానాడు నాయకులు దావీదు, పాములపాడు మాల మహానాడు నాయకులు కలబండి బాలస్వామి , వామపక్ష నాయకుడు తాటిపాటి అయ్యన్న ప్రాతకోట లాజరేస్, సీనియర్ పాత్రికేయులు నాగన్న, నల్లమల స్వాములు, సగినేల నాగరాజు, పగడం సద్గురుడు, మైలా శేషు, దక్క జంబులయ్య, మూర్తాటి సుబ్బన్న , శీలం ఆంజనేయులు ,పెరుమాళ్ళ ఉషనాలం, కుమారు, మహిళా నాయకురాలు ఉశేనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్ కి మనం ఇచ్చే ఘన నివాళి :



**ఆత్మకూరు ఉత్తేజిత ప్రతినిధి**

కెవిపిఎస్ కొత్తపల్లి:భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి మనమిచ్చే ఘన నివాళి అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) జిల్లా నాయకులు ఎన్ సంపత్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు సిఐటియు మండల నాయకులు పి శేఖర్ అన్నారు మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కొత్తపల్లి మండలం సింగరాజు పల్లి లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ సర్పంచ్ ఎన్ విజయ్ కుమార్ ఎన్ జాన్ రాజరత్నం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగం పైన దళితులు మహిళలు మైనార్టీల పైన దాడులు పెరిగాయి అన్నారు దళితులకు రక్షణగా ఉన్న చట్టాలను పాలకవర్గాలు నిర్వీర్యం చేస్తున్నాయి ఈ మధ్యకాలంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ ఎస్టీ హోదా వర్తించదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ దేశంలోని దళితులను అభద్రత భావన లోకి నెట్టివేస్తుంది అని ఆరోపించారు నేటికీ అంటరానితనం కుల వివక్షత అనేక రూపాల్లో కొనసాగుతున్నప్పటికీ వాటిని రూపుమాపే బదులు దళిత క్రైస్తవుల పేరుతో దళితుల మధ్య చీలిక తీసుకువచ్చి పాలకవర్గాలు తమ అధికారాన్ని కాపాడుకుంటున్నాయని ఆరోపించారు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం అంటే కుల వివక్షతను అంటరానితనాన్ని నిర్మూలించడం కానీ దానికి బదులు పాలకవర్గాలు కుల అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం కులాల మధ్య చీలికలు తెచ్చి నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను ఉపయోగించుకొని గద్దెనెక్కి అధికారాన్ని పదిలం చేసుకుంటున్నారని విమర్శించారు భారత రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం పైన రాజ్యాంగం లోని మౌలిక సూత్రాలపై జరిగే దాడుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే మనం అంబేద్కర్ ఇచ్చే ఘన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము పి ఏసన్న ఎన్ దాసు ఎన్ ప్రసాద్ ఎన్ జాన్ పి రాజారత్నం బాలరాజు ఆనందరావు ఎన్ శ్రీను సీఐటీయూ హమాలి కార్మికులు పాల్గొన్నారు

# PRTU ఆధ్వర్యంలో ఆత్మకూరులో ఘనంగా ఐతీ. బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు

**ఆత్మకూరు ఉత్తేజిత ప్రతినిధి**



నేడు నంద్యాల జిల్లా, ఆత్మకూరు లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ గారి 135 వ జయంతిని ౹ా౼ఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు...

ఈ సందర్భంగా ౹ా౼ఖ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ...

భారత జాతికి ముద్దుబిడ్డ, ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ గారి గురించి వారి ఆశయాల గురించి కొనియాడారు,

అంబేద్కర్ గారు చెప్పిన

బోధించు, సమీకరించు, పోరాడు..

విజ్ఞానం మానవుని గొప్ప ఆయుధం.

అనేది ఉపాధ్యాయులందరికీ వర్తిస్తుందని, ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల విద్యాధికారి ఎం అయూబ్ అహ్మద్ గారు, ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి దేవానందన్ గారు, ౹ా౼ఖ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇబ్రహీం, పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్, ఎస్. వి. రామిరెడ్డి, దామరేకుల రవి, రషీద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్, ఆత్మకూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి ప్రదీప్ కుమార్, జి హనుమంతు, కొత్తపల్లి మండల అధ్యక్షుడు సయ్యద్ కలిముల్లా, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మొయినుద్దీన్, పాములపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ సాంబ శివుడు, పి హరినాథ్ బాబు జిల్లా నాయకులు ఖాజా రఫీక్ శివయ్య గౌస్ ఇస్మాయిల్, దాదాపీర్, కార్యవర్గ సభ్యులు మూర్తుజా , మహేశ్వర రావు, రంజిత్ కుమార్, గౌస్, దాస్, తరుణ్ ,వీరేంద్ర, మహబూబ్, అర్షద్ సయ్యద్ జుబేర్, సమద్ మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్‌కి మనం ఇచ్చే ఘన నివాళులు

**ఆత్మకూరు ఉత్తేజిత ప్రతినిధి**

కొత్తపల్లి:ఈరోజు కొక్కెరంచ గ్రామంలో భారత రత్న డాక్టర్ దీ= అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను

కోదండరాముడు(పంచాయితీ కార్యదర్శి )గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది మాలమహానాడు నాయకులు ఎంఆ యూత్ మరియు మహిళలు గ్రామస్థులు పాల్గొని ఎతీ దీ= అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా తిరుపాటి నగరత్నం మాట్లాడుతూ జైభీమ్ అనే నినాదం 1930 లో మొదలుపెట్టారని ఈ మాట పలకడం ద్వారా శుభసూచకమని అన్నారు.అంబేద్కర్ అపరమేధావి అని చదువుకొని 32 పట్టాలు పొందడం జరిగిందాన్నారు. ఆయన జ్ఞానాన్ని చూసి అప్పటి ప్రధాన మంత్రి నెహ్రు గారు కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అవకాశం కాలించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటుహక్కు వుండాలని అయన తీసుకరావడం జరిగిందాన్నారు. స్త్రీలకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించారన్నారు. ఆయనే లేకపోతే మనం ఏమై పోయేవరమో అని హక్కులు అడుక్కుంటే రావు పోరాడి సాధించుకోవాలని అంబేద్కర్ గారు అన్నారు అని అయన తెలిపారు. తిరుపాటి చిన్నస్వాములు మాట్లాడుతూ చదువుకో సమీకరించుకో పోరాడు అంబేద్కర్ పిలుపును యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.అంటరాని తనాన్ని నిర్ములన కు అయన కృషి చిరస్మరణీయమని గుర్తు చేసారు.రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు. అంబేద్కర్ జన్మదినము ఊరు అంత ఒకే పండుగవాతావరణం ఉందన్నారు. సచివాలయం ఉద్యగస్తులు మాట్లాడుతూ. అంబేద్కర్ గారు ఆశించిన విదంగా అందరు చదివి జ్ఞానం సంపాదించుకొని క్రమశిక్షణతో సమాజానికి సేవ చేయాలనీ అన్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శ్యామలమ్మా, లైసమ్మ. చెన్నమ్మ, స్వరూప, ఆశ వర్కర్ నగరత్నమ్మ, బక్కన్న, మరియమ్మ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివపురంలో మిన్నంటిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంబరాలు!



**ఆత్మకూరు ఉత్తేజిత ప్రతినిధి**



రాజ్యాంగ నిర్మాతకు నీరాజనం పట్టిన కొత్తపల్లి మండలం - జనసేన కార్యకర్త ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘన నివాళికొత్తపల్లి :నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాజ్యాంగ నిర్మాత ఆశయాలను స్మరిస్తూ, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్త ప్రవీణ్ చురుగ్గా పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై భీమ్.. జై జనసేన" నినాదాలతో శివపురం గ్రామం మారుమోగింది.రాజ్యాంగ స్ఫూర్తితోనే సామాజిక మార్పు:అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో జనసేన కార్యకర్త ప్రవీణ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన మహనీయుడు బాబాసాహెబ్. ఆయన కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వల్లే నేడు సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయి. అంబేద్కర్ గారు చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి" అని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే మన హక్కులను మనం కాపాడుకోగలమని ఆయన గ్రామస్తులకు వివరించారు.?యువతకు పిలుపు.. దళిత సంఘాల ఉత్సాహం:"చదువుకో, సమీకరించుకో, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రవీణ్ కోరారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి, రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఎప్పుడూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.విజయవంతమైన కార్యక్రమం:ఈ వేడుకల్లో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, శివపురం గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రవీణ్ చేస్తున్న కృషిని, ఆయన చొరవను స్థానికులు అభినందించారు. మిఠాయిలు పంచుతూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.ముఖ్య విశేషాలు:చిత్రపటానికి నివాళి: భక్తిశ్రద్ధలతో జరిగిన అంబేద్కర్ చిత్రపట ఆవిష్కరణ, పూలమాల సమర్పణ.ప్రవీణ్ ప్రసంగం: రాజ్యాంగ పరిరక్షణలో యువత పాత్రపై జనసేన కార్యకర్త ప్రవీణ్ పిలుపు.చైతన్యం: భారత రాజ్యాంగ విశిష్టతపై గ్రామస్తులకు ప్రత్యేక అవగాహన.

ఉత్తేజిత దినపత్రిక

# జై భీమ్ నినాదాలతో మార్మోగిన పోలకల్...





**అంబేద్కర్ ఆశయాలకు యువత అంకితం!"**

**పోలకల్‌లో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగాజరుపుకున్న పోలకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు**

**ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 14 సి.బెళగల్**

సి. బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ . అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోలకల్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దన్న (సురేష్) అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.రాజశేఖర్ అంగడి నుంచి స్థానిక బస్టాండ్ వరకు యువత, గ్రామ ప్రజలు భారీ ర్యాలీగా పాల్గొని "జై భీమ్" నినాదాలతో ఊరంతా మార్మోగించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికిభారీ గజామల వేసి నివాళులు అర్పించారు.భారీ గజామాలలతో విగ్రహాన్ని అలంకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ వేడుకలకు ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఎంపీపీ, మొయిన్స్ స్కూల్ హెచ్ఎం మునిస్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్, ఎంఆర్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, రాజశేఖర్, రాజు కుమార్, మహేష్ ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కేక్ కటింగ్ చేసిన అతిధులు

ఈ సందర్భంగా ఎస్ఐ వేణుగోపాల్ రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే ప్రజలకు అనేక హక్కులు లభిస్తున్నాయని అన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న అంటరానితనాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ సీనియర్ నాయకుడు అమర్‌నాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.మునిస్వామి మాట్లాడుతూ "రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -- మతసామరస్యాన్ని రక్షించుకుందాం -- డ్రగ్స్ వద్దు, అంబేద్కర్ ముద్దు" అంటూ చైతన్య నినాదాలు ఇచ్చారు. మహేష్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించిన అంబేద్కర్ మేధస్సు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని తెలిపారు.రాజేష్ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లనే అణగారిన వర్గాలకు సమాన హక్కులు లభించాయని, దేశ అభివృద్ధికి అది ప్రధాన కారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో యువరాజు, దేవరాజు,సురేష్ రాజు,వినయ్ కుమార్,సురేష్ రాముడు,అజిత్ కుమార్,హనుమతు ప్రభాకర్,బుజ్జి, గిడన్న,జిన్ను,దుబ్బన్న,సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## రూ 58 కోట్లతో సోలార్ విద్యుత్తు పథకం ప్రారంభం



**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

: మండల పరిధిలోని రేపల్లె గ్రామంలోరూ58 కోట్లతోసోలార్ విద్యుత్ పథకాన్ని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్,రెడ్డి,మంగళవారం ప్రారంభించారు.పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు సోలార్ విద్యుత్తును పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని ఈ పథకానికి అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామంలోసిసి రోడ్లు కోళాయిలు బస్సు సౌకర్యం త్వరలోసదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఎలక్ట్రికల్ సూపర్ డేటింగ్ ఇంజనీర్ సుధాకర్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ రావు,ఏడి మధుసూదన్ రెడ్డి,ఏఈ శ్రీనివాసులు,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య,గ్రామ నాయకులు బజారు,సాలన్న,ఈరన్న,రవికుమార్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల లోఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల పట్టణంలోప్రభుత్వ వైద్యశాల ఆవరణంలోడా.బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,పూలమాలలు వేసే నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అన్నివర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోనాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,చంద్రరెడ్డి,రాజయ్య,మేకల నాగరాజ్,రూబెన్,బొల్లి మద్దిలేటి,రాముడు,నత్తి సత్యం,మాధవ స్వామి,ఎల్ల నాగయ్య,నాగ మోహన్,దాదా గాళ్ళ ఆంజనేయులు,వారు పాల్గొని అంబేద్కర్ చేసిన సేవలను వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలోపోలూరు శ్రీనివాస్ రెడ్డి,ఆర్.ఈశ్వరయ్య,మద్దిలేటి, రామతీర్థం శేషు,అఖిల్,ఎల్లరాజు, విజయుడు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాలలో మిన్నంటిన బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సంబరాలు!

**ఆత్మకూరు ఉత్తేజిత న్యూస్**



రాజ్యాంగ నిర్మాతకు నీరాజనం పట్టిన దుద్యాల – టీడీపీ మండల నాయకుడు మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఘన నవాళికొత్తపల్లి :నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాజ్యాంగ నిర్మాత ఆశయాలను స్మరిస్తూ, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు రమేష్ ఎతీజాం నాయకులు రాజు మరియు టీడీపీ మండల నాయకులు మహమ్మద్ రఫీ, టీడీపీ నాయకులు స్త్ర. మల్లారెడ్డి ంఎ, ర్, ఎఎ మైనారిటీస్ నాయకులు గ్రామప్రజలు ఆధ్వర్యములో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా "జై భీమ్.. జై నీమ్ నినాదాలతో దుద్యాల మారుమోగింది.

**రాజ్యాంగ స్ఫూర్తితోనే సామాజిక మార్పు:**

అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ ప్రత్తకోట రమేష్ మాట్లాడుతూ కొత్తపల్లె మండలంలో ని పెద్దగ్రామలైన కొక్కెరంచ దుద్యాల గ్రామాలలో అంబేద్కర్ గారి విగ్రహాలు లేకపోవడం బాధాకరమని వచ్చే సంవత్సరం ఏప్రిల్ 14 కళ్ల నాయకుల మరియు దాతల సాకారంతో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. అందుకు నాయకులుమరియు ఇవేడుకలలో పాల్గొన్న గురువగాళ్ల ఓబులేసు ఆర్మీజవాను, రఫీ గారు, మల్లారెడ్డి గారు అందుకు సహకారం అందిస్తామని చెప్పారు. . "ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతీయులకు అందించిన మహనీయుడు బాబాసాహెబ్. ఆయన కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం వల్లే నేడు సామాన్యుడికి సైతం సమాన హక్కులు లభిస్తున్నాయి. అంబేద్కర్ గారు చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి" అని ప్రార్థకోట రమేష్, రఫీ పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే మన హక్కులను మనం కాపాడుకోగలమని ఆయన గ్రామస్తులకు వివరించారు.

?యువతకు పిలుపు.. దళిత సంఘాల ఉత్సాహం:

?"చదువుకో,

సమీకరించుకో, పోరాడు" అనే అంబేద్కర్ పిలుపును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రఫీ యువత ఉన్నత విద్యను అభ్యసించి, రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

విజయవంతమైన కార్యక్రమం:ఈ వేడుకల్లో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు,దుద్యాల గ్రామ పెద్దలు, యువజన సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మిఠాయిలు పంచుతూ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## లౌకిక రాజ్యాంగానికి ముప్ప

**ప్రజాతంత్ర వాదులంతా కాపాడుకోవాలి**

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిపిఎం కార్యదర్శి**

విజయవాడ: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నాయకత్వంలో తయారైన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మతోన్మాదుల పాలనలో రాజ్యాంగం ఈ రోజు తీవ్రమైన ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి మౌలికమైన లౌకికవాదమే ప్రమాదంలో పడిందన్నారు. దాని పరిరక్షణ కోసం, కాపాడుకునేందుకు మొత్తం ప్రజాతంత్ర వాదులు సామాజిక వేత్తలు అందరూ ఐక్యమై ముందుకు రావాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భం గా మంగళవారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ . మత సామరస్యం దెబ్బతింటోందని, మతం పేరుతో దళితుల్లో చీలికలు తీసుకొచ్చి హిందువులు క్రైస్తవులు అనే పేరుతో చీలికలు తెస్తున్నారని విమర్శించారు. ఈరోజు క్రైస్తవుల మీద దళిత క్రైస్తవుల మీద దాడులు జరగడం అన్యాయమన్నారు. మన రాష్ట్రం ఇంతవరకు శాంతి సామరస్యాలతో ఉందని, అయితే క్రైస్తవులకి ముస్లింలకి వ్యతిరేకంగానూ, మైనారిటీలని అణచివేసేందుకు కుట్రపూరిత చర్యలకు దిగుతున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే దీనికి ప్రోత్సాహం ఇవ్వడం బాధాకరమన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు అధికారంలోకి వచ్చినటువంటి వాళ్ళు ఈ మత సామరస్యాన్ని కాపాడటానికి లౌకికవాదాన్ని కాపాడడానికి ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ముందుకు రావాలి అని తెలిపారు. అలాగే కుల నిర్మూలన కోసం పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కుల ఆస్తిత్వం

ఉన్నంత కాలం కుల నిర్మూలన సాధ్యం కాదని బాబాసాహెబ్ అంబేద్కర్ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారన్నారు. ఈరోజు అనేక జిల్లాల్లో కులాంతర వివాహాలు చేస్తున్నవాళ్ళని సొంత కుటుంబీకులే హత్యలు చేస్తున్నారని, పరువు పేరుతో ఈ హత్యల నుండి కాపాడటానికి కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్ళకి రక్షణ కల్పించడానికి ఒక ప్రత్యేక చట్టం కూడా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే దళిత క్రిస్టియన్ల మీద జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు దళిత క్రిస్టియన్ల అందరిని కూడా ఎస్సీలుగానే గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐయం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జె. జయరాం, యు. వి. రామరాజు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం

అమరావతి: జువ్వలదిన్నెపై వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఎపి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోనే తొలి అటానమస్ మారిటైం షిప్ యార్డ్‌గా జువ్వలదిన్నె అభివృద్ధి చెందబోతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుతో షిప్ బిల్డింగ్, అటానమస్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్, మెరైన్ ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి రంగాల్లో యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మారిటైం రోబోటిక్స్, అటానమస్ షిప్ బిల్డింగ్ హబ్‌గా ఏపీ నిలవనుందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రూ.288.80 కోట్ల పెట్టుబడితో అభివృద్ధిచేశామని మంత్రి తెలిపారు. హార్బర్ నిర్మాణం ద్వారా 25వేల మత్స్యకార కుటుంబాల జీవితాలు సమూలంగా మారబోతున్నాయని మంత్రి అనగాని అన్నారు. 1,250 మెకనైజ్డ్, మోటరైజ్డ్ చేపల పడవలను సురక్షితంగా నిలిపేలా సదుపాయం కల్పించామన్నారు. కానీ అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న మాజీ సీఎం జగన్ రెడ్డి జువ్వలదిన్నెపై విషం కక్కుతున్నారంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఒక్క హార్బర్‌ను గానీ, ఒక్క పోర్టును గానీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. జువ్వలదిన్నె హార్బర్, రామాయపట్నం పోర్టులకు పట్టిన గ్రహణం జగన్ రెడ్డి అంటూ వ్యాఖ్యానించారు. గన్ ఆర్థిక ప్రయోజనాల కోసం తీరంలో కొత్త పోర్టులు, హార్బర్లు రాకుండా గతంలో మాజీ సీఎం వైఎస్సార్ జీవోలు ఇచ్చారని మంత్రి గుర్తుచేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వ చర్యలతో జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రామాయపట్నం పోర్టులో కదలికవచ్చిందన్నారు. 2019 మార్చి 7న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు రూ. 288 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక టెండర్లు ఇచ్చి డబ్బులు తిన్నారే తప్ప జువ్వలదిన్నె హార్బర్ నిర్మాణం పట్టించుకోలేదని ఆరోపించారు. 15వ తేదీన ఏం చెప్పడానికి జగన్ జువ్వలదిన్నె వస్తున్నారని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు నుంచి వాడరేవు వరకు తీరంలో ఏ నిర్మాణం చేపట్టకుండా తండ్రి అధికారంతో జీఓ తెచ్చానని చెబుతారా అంటూ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఇద్దరు కొత్త బౌలర్ల హవా

హైదరాబాద్: ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం హైదరాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్ వీక్షకులకు థ్రిల్ ఇచ్చింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి థ్రిల్ పొంది ఉండరు. కొత్త కుర్రాడుప్రఫుల్ హింగే తొలి బంతికి వైభవ్ సూర్యవంశీని ఔట్ చేయడం ఒక ఎత్తయితే...అదే ఓవర్‌లో మొత్తం మూడు వికెట్లు తీయడం మరో సంచలనంగా చూడాలి. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 57 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ప్రఫుల్ హింగే (4 వికెట్లు), సకిబ్ హుస్సేన్ (4 వికెట్లు) అనే ఇద్దరు అరంగేట్రం పేసర్లు రాజస్థాన్ జైత్రయాత్రకు బ్రేకులు వేశారు. ఈ మ్యాచ్‌లో ఘోర ఓటమిని చవిచూసినప్పటికీ రాజస్థాన్ రాయల్స్ ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఐపీఎల్ చరిత్రలో మొదటి 5 వికెట్లు 20 పరుగుల లోపే కోల్పోయిన తర్వాత కూడా 150 పరుగుల మార్క్‌ను దాటిన తొలి జట్టుగా రాజస్థాన్ రికార్డు సృష్టించింది. సన్ రైజర్స్ నిర్దేశిరచిన 217 పరుగుల లక్ష్య ఛేదనలో 9 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి.. పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో గతంలో బెంగళూరు జట్టు పేరిట ఉన్న అత్యల్ప స్కోర్ 49 పరుగుల రికార్డును బ్రేక్ చేస్తుందేమోనని అంతా భావించారు. అయితే ఆ చెత్త రికార్డు మూటగట్టు కోకుండా జడేజా, ఫెరియెరా ప్రతిఘటించారు. వారిద్దరి పోరాటంతో రాజస్థాన్ 159 పరుగుల వరకు చేరుకోగలింది. ఈ లెక్కన రాయల్స్ ఓటమిలోనూ చరిత్ర సృష్టించింది. 20 పరుగుల లోపు ఐదు వికెట్లు కోల్పోయిన ఏ జట్టు 150 పరుగుల మార్కును ఇప్పటి వరకు అందుకోలేదు. ఘోరంగా ఓడినప్పటికీ రాజస్థాన్ 150 మార్క్‌ను అందుకున్న తొలి జట్టుగా నిలిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్.. ఇషాన్ కిషన్ (91) మెరుపు ఇన్నింగ్స్‌తో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగులు చేసింది.

# యుద్ధోన్మాద మత్తు దిగితేనే....ప్రపంచశాంతి !

నోబెల్ శాంతి బహుమతి కావాలని కోరుకుంటున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్..యుద్ధోన్మాదిగా మారాడు. ఆయనకు తోడుగా ఇజ్రాయల్ ప్రధాని బెంజిమెన్ న ఎతన్యాహు తోడయ్యారు. వీరిద్దరు కలసి ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న తీరుతో ప్రపంచ దేశాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఓ రకంగా చెప్పాలంటే అమెరికా ఎంతగా నష్టపోయినా సరే ట్రంప్ మాత్రం యుద్ధాన్ని వీడేది లేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. చర్చలు విఫలం అయితే దానికి ఎక్కువ బాధ్యత అమెరికాదే. ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టిందే వారు. ఇప్పుడు దానికి అణుబూచి రంగు పులిమి ఇరాన్‌ను దెబ్బతీయాలని చూడడం సరికాదు. నిజానికి ప్రపంచదేశాలు ట్రంప్ తీరుపై గళమెత్తాలి. కానీ ఏ దేశం కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. భారత్ కూడా మాటకూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇప్పుడు యుద్ధం ముగించకుంటే చమురు మంటలు అన్ని దేశాలను దహించి వేస్తాయి. దీంతో సామాన్య ప్రజలు అల్లాడుతారు. అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారాయి. పాకిస్థాన్ వేదికగా జరిగిన ఈ చర్చలు దాదాపు కొలిక్కి వచ్చినట్లే కన్పించినా.. చివరి నిమిషంలో వీటికి బ్రేక్ పడింది. ఇందుకు కారణం అణు కార్యకలాపాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడమేనని తాజాగా తెలిసింది. 20 ఏళ్ల పాటు యురేనియం శుద్ధి నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదన పెట్టగా, అందుకు ఇరాన్ నిరాకరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. యురేనియం శుద్ధిని ఐదేళ్ల పాటు మాత్రమే నిలిపివేస్తామని టెహ్రాన్ చెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు అగ్రరాజ్యం సమ్మతించకపోవడంతోనే చర్చలు ఆగిపోయినట్లు తెలిపాయి. వాస్తవానికి టెహ్రాన్ శాశ్వతంగా యురేనియం శుద్ధిని నిలిపివేయాలని ట్రంప్ యంత్రాంగం ముందునుంచీ డిమాండ్ చేసింది. కానీ చర్చల సమయంలో దాన్ని 20 ఏళ్లకు తగ్గించడం గమనార్హం. అయితే ఈ పీటముడి ఇలాగే ఉంటుందా...అమెరికా మళ్లీ యుద్ధానికి కాలుదువ్వుతుందా అన్న ఆందోళన ప్రపంచ దేశాలను కలచివేస్తోంది. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అమెరికా–ఇరాన్ మధ్య ఈ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశం జరగడం మళ్లీ ఇప్పుడే. ఇస్లామాబాద్‌లో జరిగిన ఈ భేటీలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబఫ్ సహా ఇరుదేశాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. దాదాపు 20 గంటల పాటు ఈ చర్చలు సాగాయి. 80శాతం అంశాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఒప్పందం దాదాపు కుదిరినట్లుగానే కన్పించింది. కానీ, కాసేపటికే అవి విఫలమయ్యాయని పాక్ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, ఈ చర్చలు పూర్తిగా నిలిచిపోలేదని, రెండోదశ ముఖాముఖి భేటీకి ఇరుదేశాలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇదే విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. డీల్ కుదుర్చుకునేందుకు తాము సుముఖంగానే ఉన్నామని ఇరాన్ తమతో చెప్పినట్లు తెలిపారు. ఈ చర్చలు సాఫీగా సాగేలా పట్టువిడుపులు ఉండాల్సిందే. దెబ్బతిన్న ఇరాన్ పునరుద్దరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి. ఎందుకంటే చమురు సంక్షోభంముదరకుండా చూసుకోవాలి. ఇప్పటికే బ్యారెట్ ధర 113 డాలర్లకు చేరింది. ఇది ఆయా దేశాలపై మోయలేని భారం చూపనుంది. అందుకే పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచం ఇంధన సంక్షోభంలో చిక్కుకుపోయింది దాంతో రానున్న వారాల్లో చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కూడా హెచ్చరించారు. ర్మూజ్‌లో నౌకల రాకపోకలు మొదలైనా.. రవాణా మునుపటి స్థాయికి చేరేవరకు ఈ మోత ఉంటుందని హెచ్చరించారు. ర్మూజ్ లో నౌకల

రాకపోకలు గణనీయస్థాయిలో పెరిగే వరకు ఇంధన ధరల అధికంగా ఉండొచ్చు. పెరుగుతూనే ఉండొచ్చు .కూడా ము÷ఎద్దం ముగిస్తే తప్ప చమురు ధరలు తగ్గొచ్చని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక నవంబర్‌లో జరగనున్న మిడ్‌టర్మ్ ఎన్నికల వరకు ఇంధన ధరలు ఎక్కువగానే ఉండొచ్చని ఇటీవల అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా సూచనప్రాయంగా వెల్లడించారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మార్చి నెలలో గల్ఫ్ దేశాల నుంచి చమురు ఉత్పత్తి భారీగా తగ్గిందని ఒపెక్ విడుదల చేసిన డేటా ప్రకారం వెల్లడవుతోంది. ఇరాక్‌లో దాదాపు 61శాతం మేర ఉత్పత్తి తగ్గింది. ఫిబ్రవరిలో రోజుకు 4.2 మిలియన్ బ్యారెళ్ల నుంచి మార్చిలో రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లకు పడిపోయింది. కువైట్‌లో 53శాతం, యూఏఈలో 44 శాతం, సౌదీ అరేబియా 23 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. ఇక చమురు సరఫరాలో కీలకమైన పైప్‌లైన్ ఇరాన్ దాడుల్లో దెబ్బతినడంతో రోజూవారీ 7 మిలియన్ల బ్యారెళ్ల నుంచి 7 లక్షల బ్యారెళ్లకు పడిపోయిందని సౌదీ మీడియా వెల్లడించింది. మొత్తంగా ఒపెక్ దేశాలు చేసే ఉత్పత్తి 27 శాతం మేర కుంగింది. ఇదిలాఉంటే.. ర్మూజ్ జలసంధిని దిగ్బంధించాలన్న అగ్రరాజ్యం అమెరికా నిర్ణయాన్ని చైనా తీవ్రంగా తప్పుబట్టింది. జలసంధిలో తమ నౌకల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించింది. అందుకు తగ్గట్టే ట్రంప్ హెచ్చరికలను పట్టించుకోకుండా.. అమెరికా ఆంక్షలున్న చైనా ట్యాంకర్ హర్మూజ్‌ను దాటింది. మరిప్పుడు దీనిపై యూఎస్ నౌకాదళం ఎలా స్పందిస్తుందో తెలియాల్సి ఉంది. మొత్తంగా ఈ దోబూచులాట ఆగాలి. చమురు దేశాలు స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునే స్థితి రావాలి. అప్పుడే ప్రపంచంలో శాంతి వస్తుంది. ట్రంప్ కూడా మూర్ఖంగా ముందుకు వెళ్లకుండా ప్రపంచశాంతికి కట్టుబడి ఉండాలి.

ఉత్తేజిత దినపత్రిక


# అంబేద్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

అంబేద్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది.

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు.



1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్థాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు. కొల్హాపూర్ మహారాజ్ సాహు మహరాజ్ అస్పృశ్యత , అంటరానితనాన్ని నివారించడానికి కృషి చేస్తున్నారు అని తెలుసుకుని ఆయన సహకారంతో మూగ వాళ్ళకి నాయకుడు అనే అర్థం వచ్చేలా 'మూక్ నాయక్' అనే పత్రికను అలాగే బహిష్కృత్ భారత్, జనతా , ప్రబుద్ధ భారత్ అనే పత్రికలూ నడిపారు. ళితులకు బడులలోకి, గుడులలోకి వెళ్ళడానికి అనుమతి పొందేలా ఉద్యమాలు చేపట్టి విజయం సాధించారు. ఆయన అంత స్థాయికి ఎదిగారు అంటే కారణం చదువు. ఃూబట్టే ఆయన అందరికి చదువు అందాలని కృషి చేసారు. అయితే సంపద కోసమో, అధికారం కోసమో పోరాటం చేయలేదు అట్టడుగు వర్గాల స్వేచ్ఛ కోసం ఆయన పోరాడేవారు. శోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, కులమాత బేధాలు లేని సమాజం కోసం కృషి చేసేవారు.స్వాతంత్రం వచ్చిన తరువాత అంబేద్కర్ కి కేంద్ర మండలిలో మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి గా పదవి వచ్చింది. అంతేకాదు భారత దేశపు రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కింది. అయితే రాజ్యాంగం రచించడానికి నియమించిన సభ్యులలో ఒకరు రాజీనామా చేయడం, మరొకరు మరణించడం, కొంతమంది అమెరికాలో ఉండిపోవడం, మరికొంతమంది రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులవడం ఇలా రకరకాల కారణాల వలన భారత రాజ్యాంగం రచించే బాధ్యతంతా అంబేద్కర్ మీద పడింది. దాంతో ఆయన రాత్రీపగలు అనే తేడా లేకుండా నిరంతరం రాజ్యాంగ రచనలోని ఉండేవారు.

తరువాత కొద్ది రోజులకి అనారోగ్యం కారణంగా 1956 డిసెంబర్ 6 వ తేదీన అంబేద్కర్ మరణించారు. ఆయన మరణించినగాని ఆయన కృషి ఇప్పటికీ ఎంతో మంది జీవితాలలో వెలుగుని నింపుతుంది. ఒకవేళ ఆయన పూనికుని ఉండకపోతే ఈనాటికి బడుగు బలహీన వర్గాల జీవితాలు ఇంకా అలాగే ఉండిపోయే వేమో.

# అంబేద్కర్ 135వ జయంతి సందర్భం




అనకాపల్లి: అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో గిరిజన సంఘం., కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు.అజయ్ పరువు నుండి జోగంపేట, నేరేడు బంధ, కళ్యాణ్ లావా వరకు బైకే యాత్ర నిర్వహించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఆర్టికల్ 9 షెడ్యూల్లో చేర్చాలని, నాన్ షెడ్యూల్ గిరిజన మండలాలను ఏజెన్సీ ఏరియాలో కలపాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రావికతం మండల కేంద్రంలో సర్వేనెంబర్ అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న చెత్తను తొలగించాలి. బాదంపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 41-లో 5-80 చెట్లు భూమిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం దళితులకు, గిరిజలకు కేటాయించాలి బాదంపాడు రెవిన్యూ పరిధిలో సీలింగ్ భూమి చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని తెలిపారు. దళితులకు గిరిజనులకు పట్టాలి ఇవ్వాలి. కొత్తకోట దళిత కాలనీకి మంచినీరు సౌకర్యం కల్పించాలి. గిరిజనులు సాగులోన భూములకు, సాగకు కల్పించి, గిరిజనులకు దళితులకు రక్షణ కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మోనాటరింగ్ కమిటీలో గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని, జెడ్ జోగంపేట పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. నర్సీపట్నం నుండి జెడ్ జోగిపేట్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, దళితులకు గిరిజనులకు ఇచ్చిన అధిక బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దళితులకు గిరిజనులకు నర్సీపట్నంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సాయి కార్యదర్శి కే గోవిందరావు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రరావు. పాంగి పవన్ కుమార్. వంతల చిరంజీవి. గేమిల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు ఎదురు కాల్పులు

## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

## అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి.



మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళ్లు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఒంటరి వృద్ధురాలిపై దాడి

## రోకలిబండతో బాదిన దుండుగులు బంగారం దోచుకుని పరార్

కామారెడ్డి: కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండల కేంద్రంలో జరిగిన దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లోకి చొరబడి ఓ వృద్ధురాలిపై రోకలిబండతో దాడి చేసి, ఆమె బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండల కేంద్రంలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. ఆ సమయంలో ఆమెపై అకస్మాత్తుగా దాడికి పాల్పడ్డారు. దాడికి రోకలి బండను ఉపయోగించినట్లు సమాచారం. ఈ దాడిలో వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది. దాడి సమయంలో ఆమె అరుస్తూ సహాయం కోరినప్పటికీ, దుండగులు ఆమె బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. వాటి విలువ ఎంతన్నది పూర్తిగా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. రక్తస్రావం అధికంగా ఉండటంతో స్థానికులు వెంటనే స్పందించి ఆమెను సమీప ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఈ దారుణ ఘటనతో భిక్కనూరు ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. వృద్ధురాలిపై ఇంతటి క్రూరమైన దాడి జరగడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుండగులు ముందుగా ఇంటి పరిస్థితిని గమనించి, ఎవరు లేని సమయం చూసి లోపలికి చొరబడినట్లు పోలీసులు భావిస్తున్నారు. బంగారు ఆభరణాల సమాచారం ముందుగానే తెలిసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఈ దాడి పథకం ప్రకారం జరిగిందా లేదా అకస్మాత్తుగా జరిగిన దోపిడీనా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ససమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి, అనుమానితులను గుర్తించడానికి చర్యలు చేపట్టారు. స్థానికుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని, దోషులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

# వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు

## మరోమారు పిటిషన్ దాఖలు చేసిన సునీత

హైదరాబాద్:మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తును కొనసాగించేలా కేంద్ర దర్యాప్తు సంస్థకు ఆదేశాలు ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను వివేకా కూతురు సునీతా రెడ్డి దాఖలు చేశారు. ఈ కేసులో కొన్ని కోణాలపై సీబీఐ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయలేదని, పలు అనుమానాలకు సమాధానాలు రాలేదని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అందువల్ల మరింత సమగ్ర తదుపరి దర్యాప్తు జరపాలని హైకోర్టును కోరారు. ఈ కేసు ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తులో ఉంది. గతంలో సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కొన్ని వ్యక్తుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటా సహా పలు సాంకేతిక ఆధారాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టింది. తదుపరి దర్యాప్తులో కొందరి పాత్ర లేదని పేర్కొంటూ సీబీఐ కోర్టుకు ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. అయితే ఈ దర్యాప్తుపై పిటిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సునీతా రెడ్డి తన పిటిషన్‌లో పలు కీలక విషయాలను పేర్కొన్నారు. పలు సందేహాలకు సీబీఐ దర్యాప్తులో సమాధానం రాలేదని తెలిపారు. కొన్ని కోణాల్లో విచారణ పూర్తిగా జరగలేదని అన్నారు. ఈ కేసులోని కొన్ని అనుమానాస్పద అంశాలను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అందువల్ల సీబీఐ కోర్టు ఉత్తర్వులను రద్దు చేసి, కేసులో ఇంకా స్పష్టత లేని అంశాలపై మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించాలంటూ ఆమె హైకోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోంది.




# వచ్చే విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026-27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది.అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ



నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

# పీఎఫ్ ఖాతాదారులకు అలర్ట్..




ప్రావిడెంట్ ఫండ్ నుంచి మీరు డబ్బులు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, వెంటనే తీసుకోండి. తాజాగా ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కరోనా సమయంలో తీసుకొచ్చిన విత్ డ్రా ఫెసిలిటీని ఆపేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం.

పీఎఫ్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పేర్కొంది. కోవిడ్ మహమ్మారి విజృంభించిన క్రమంలో కోవిడ్ అడ్వాన్సెస్ పేరుతో తమ రిటైర్మెంట్ ఫండ్ నుంచి కొంత తీసుకునేందుకు తెచ్చిన విత్ డ్రా ఫెసిలిటిని నిలిపివేసినట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంపై ఈపీఎఫ్ఓ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, ఎవరైనా పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలని భావిస్తే వెంటనే తీసుకోవడం మంచిది. ఈ విషయంపై ఈపీఎఫ్ఓ అధికారిక ప్రకటన వచ్చినట్లయితే ఆ తర్వాత తీసుకోవడం కుదరదు. 2020 ఏడాదిలో కరోనా వైరస్ మన దేశంలో విజృంభించింది. దీంతో లాక్‌డౌన్ పెట్టాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలో పీఎఫ్ ఖాతాదారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈపీఎఫ్ తమ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ నుంచి రెండు సార్లు డబ్బులు తీసుకునేందుకు కోవిడ్ విత్ డ్రా ఫెసిలిటీ తీసుకొచ్చింది. ఈ మేరకు 2020, మార్చిలో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన లో భాగంగా ఈ ఫెసిలిటీ తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ.. ఎంప్లాయిమెంట్ ఇన్ ఎప్లాయింస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ 1952 లో కీలక మార్పులు చేసింది. ప్యారాగ్రాఫ్ 68ఎల్ లోని సబ్ ప్యారా 3 లో సవరణలు చేసి అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. మూడు నెలల పాటు ప్రాథమిక వేతనాలు, డియర్ నెస్ అలవెన్స్‌ల మేరకు లేదా ఈపీఎఫ్ ఖాతాల సభ్యుని క్రెడిట్ లో ఉన్న మొత్తంలో 75 శాతం వరకు ఏది తక్కువైతే అది తీసుకునేందుకు అవకాశం కల్పించారు.

అక్టోబర్‌లో 15. 29 లక్షల కొత్త ఖాతాలు.. ఈ ఏడాది అక్టోబర్ నెలలో కొత్తగా 15. 29 లక్షల పీఎఫ్ ఖాతాలు తెరిచినట్లు ఈపీఎఫ్ఓ తెలిపింది. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 18. 22 శాతం అధికమని పేర్కొంది. ఈ మేరకు డిసెంబర్ 20వ తేదీన పేరోల్ డేటా విడుదల చేసింది. అలాగే అక్టోబర్, 2023 లో మొత్తం 7. 72 లక్షల మంది కొత్త సభ్యులు ఈపీఎఫ్ఓకు చెందిన సోషల్ సెక్యూరిటీ స్కీమ్ కిందకు వచ్చినట్లు పేర్కొంది. గతేడాదితో పోలిస్తే ఇది 6. 07 శాతం అధికమని పేర్కొంది.

# నోటీసులు పంపిస్తున్న ఐటీ శాఖ..




ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు బిగ్ అలర్ట్. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్‌కు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కి అడ్వైజరీలు పంపిస్తోంది. ఐటీఆర్ ఫైలింగ్‌లో వివరాలు సరిపోలకుండా అన్న వారికి ఈ అడ్వైజరీలు వస్తున్నట్లు ఐటీ శాఖ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. మరి మీకూ వచ్చాయేమో తెలుసుకోండి.

పన్ను చెల్లింపుదారులకు అలర్ట్. ఆదాయపు పన్ను శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ చేసినప్పుడు తెలిపిన వివరాలకు సంబంధించి పలువురు ట్యాక్స్ పేయర్స్‌కు అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల నుంచి వచ్చిన వివరాలు సరిపోలకపోయినట్లయితే వారికి ఈ అడ్వైజరీ పంపిస్తున్నట్లు తెలిపింది. రిపోర్టింగ్ ఎంటిటీల్లో బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, స్టాక్ మార్కెట్ ప్లేయర్స్, మ్యూచువల్ ఫండ్లు, ప్రాపర్టీ రిజిస్ట్రార్స్ వంటివి ఉన్నాయి.

'ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేసిన తర్వాత వాటిని సెంట్రల్ ప్రాసింగ్ సెంటర్ ప్రాసెసింగ్ చేస్తుంది. అందులో ఏదైనా తప్పులు లేదా వడ్డీ రేట్లు, హౌస్ ప్రాపర్టీ ఆదాయం, టీడీఎస్ క్రెడిట్ క్లెయిమ్‌లో తేడాలు వంటివి గుర్తించినప్పుడు ఆయా ట్యాక్స్ పేయర్స్‌కు ఈ అడ్వైజరీ పంపిస్తున్నాం. ట్యాక్స్ పేయర్స్‌కు పంపిస్తున్నది నోటీసులు మాత్రం కాదు. ఐటీఆర్‌లో పేర్కొన్న వివరాలు, రిపోర్టింగ్ ఎంటిటీల ద్వారా వచ్చిన సమాచారంలో తేడాలు గమనించినప్పుడు అలాంటి వారికి ఈ అడ్వైజరీలు అందిస్తున్నాం.' అని ట్యాక్స్ విభాగం తెలిపింది. ట్యాక్స్ పేయర్స్‌కు అందిస్తున్న ఈ సమాచారం లక్ష్యం.. ఐటీ డిపార్ట్‌మెంట్ కంప్లయన్స్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో వారి అభిప్రాయాన్ని అందించడానికి వారికి అవకాశం కల్పించడమేనని ఐటీ విభాగం తెలిపింది. అవసరమైతే ఇప్పటికే దాఖలు చేసిన వారి రిటర్నులను సవరించడం లేదా దాఖలు చేయకపోతే రిటర్నును దాఖలు చేయడం వంటి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ట్యాక్స్ పేయర్స్ తమకు అందిన అడ్వైజరీ ప్రకారం స్పందించాలని కోరింది.

అడ్వైజరీ వస్తే ట్యాక్స్ పేయర్స్ ఏం చేయాలి?

పన్ను చెల్లింపుదారులు అడ్వైజరీ అందినట్లయితే వారు సంబంధిత ఐటీ శాఖ పోర్టల్ ద్వారా ఫీడ్‌బ్యాక్ అందించాలి. అవసరమైతే రివైజ్డ్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. ఒక వేళ ఇప్పటివరకు ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయకపోతే ఇప్పుడు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ బిలేటెడ్ రిటర్న్స్ ఫైల్ చేసేందుకు ఈ ఆర్థిక ఏడాదికి 2023-24 కోసం డిసెంబర్ 31 లోపు ఫైల్ చేయాల్సి ఉంటుంది.

# ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం..




దేశంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజు రోజుకు కొత్త కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు కరోనా బారిన పడకుండే ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఆ వివరాలు తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి మళ్లీ విజృంభిస్తోంది. కొత్త వేరియంట్ జేఎన్1 భయపడుతోంది. ఈ నేపథ్యంలో ఐటీ దిగ్గజం విప్రో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వైరస్ బారినపడకుండా తగు చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధానాన్ని అవలంభిస్తున్నట్లు తెలిపింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా, వృత్తి పరమైన వృద్ధి కోసం ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన పని ప్రదేశాన్ని కల్పించనున్నట్లు పేర్కొంది. 'గత నవంబర్ నెల నుంచి పూర్తి స్థాయిలో వ్యాక్సిన్ తీసుకున్న ఉద్యోగులు వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు వస్తున్నారు. ప్రస్తుతం కరోనా మళ్లీ పెరుగుతున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఆఫీసుల్లో అన్ని రకాల అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పని వాతావరణాన్ని కల్పిస్తున్నాం.' అని విప్రో ఓ ప్రకటనలో తెలిపింది. మన దేశంలో డిసెంబర్ 23వ తేదీన ఒక్క రోజులోనే కొత్తగా 752 కరోనా కేసులు వచ్చాయి. 2023, మే 21 తర్వాత చూసుకుంటే ఒక్క రోజులే నమోదైన కరోనా కేసుల సంఖ్య ఇదే అత్యధికం. మే 21వ తేదీన ఒక్క రోజులోనే 3,420 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ డేటా సూచిస్తోంది. మరోవైపు.. కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో మరోసారి ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్ మహీంద్రా వంటివి సైతం తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే, ఎలాంటి వివరాలు బయటకు రాలేదు. ఆదివారం వరకం కొత్త వేరియం జేఎన్1 సబ్ వేరియంట్ కేసులు మొత్తం 63 నమోదయ్యాయి. అందులో ఒక్క గోవాలోనే 34 వచ్చాయి. అలాగే మహారాష్ట్రలో 9, కర్నాటకలో 8, కేరళలా 6, తమిళనాడులో 4, తెలంగాణలో 2 కొత్త వేరియంట్ కేసులు వచ్చినట్లు తెలుస్తోంది.

# ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు దెబ్బ మీద దెబ్బ..




భారత్‌లోని రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తోంది. ఇప్పటికే ఆర్థిక మాంద్యం దెబ్బకు ఐటీ కంపెనీలు తీవ్ర అనిశ్చితిలో చిక్కుకుపోగా.. లాభాదాయాలు తగ్గుతున్నాయి. మరోవైపు ఇప్పుడు బిలియన్ డాలర్ల డీల్ రద్దు కావడంతో ఇన్ఫోసిస్ పరిస్థితి మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు.. అన్న చందంగా తయారైంది. ఇన్ఫోసిస్ సంస్థకు దెబ్బ మీద దెబ్బ తగిలినట్లయింది. ఇప్పటికే ఒక భారీ ప్రాజెక్ట్ రద్దు అయి ఐటీ రంగంలో హాట్ టాపిక్‌గా మారిన ఇన్ఫోసిస్‌కు మరో షాక్ తగిలింది. కృత్రిమ మేధ ప్రాజెక్ట్ రద్దు అయిందన్న వార్తలతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ సుమారు రూ. 7200 కోట్లు పతనమైంది. డిసెంబర్ 26న స్టాక్ మార్కెట్లలో ఆ సంస్థ షేర్లు క్షీణించాయి. దీంతో ఇన్ఫీ మార్కెట్ క్యాప్ ఒక్కరోజే రూ. 7200 కోట్లకుపైగా తగ్గింది. గత సెషన్లో మార్కెట్ ముగిసే సమయంలో ఇన్ఫోసిస్ షేరు ధర రూ. 1562తో పోలిస్తే 1.12 శాతం తగ్గి రూ. 1544 వద్ద ముగిసింది. హించనటువంటి కార్పొరేట్ పరిణామాల నేపథ్యంలో అత్యంత బలమైన ఐటీ రంగ సంస్థలు కూడా బలహీ నంగా ఉండటం.. ప్రస్తుత ఐటీ మార్కెట్‌కు పరిస్థితికి అద్దం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు విశ్లేషకులు.

షేరు పతనం ఎందుకు?

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ క్షీణతకు ఒక అంతర్జాతీయ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దు అవ్వడమే అని తెలుస్తోంది. ఇన్ఫోసిస్ 15 సంవత్సరాల పాటు కంపెనీ ప్లాట్‌ఫామ్స్, కృత్రిమ మేధ సొల్యూషన్స్‌పై పని చేసేందుకు ఒక అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్థిక మాంద్యం భయాలు, మార్కెట్లలో అనిశ్చితి కారణంగా తాజాగా 1.5 బిలియన్ డాలర్లు ( భారత కరెన్సీలో రూ. 12,450 కోట్లు) విలువైన ఒప్పందాన్ని సదరు కంపెనీ రద్దు చేసుకుంది.

అప్రమత్తంగా ఇన్వెస్టర్లు..

ఈ డీల్ రద్దు కావడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తం అయ్యారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ ఇన్ఫోసిస్ షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తాయన్న అంచనాలతో మదుపరులు షేర్లను విక్రయించారు. ఇన్ఫీ కొత్త తరం టెక్నాలజీల్లోకి విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేస్తుందని చాలా మంది ఊహించారు. ప్రాజెక్ట్ క్యాన్సిల్ అవ్వడంతో ఇన్ఫీ ఆదాయ మార్గాలు, వృద్ధి అంచనాలపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపింది.

# సైనిక అభిమానులకు చైనా వార్నింగ్



పొరుగు దేశం చైనా.. తన సైనిక ఆయుధాలకు సంబంధించిన ఫోటోలను, వివరాలను సోషల్ మీడియా వేదికల్లో కొందరు పోస్ట్ చేస్తున్నట్టు గుర్తించింది. దీంతో ఇవి దేశ భద్రతకు ప్రమాదకరమని, ఇటువంటి చర్యల వల్ల శత్రువులకు సులువుగా మన ఆయుధాల వివరాలు, స్థావరాల గురించి సమాచారం అందుంతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో చైనా నిఘా వర్గాలు కీలక ప్రకటన చేశాయి. ఫోటోలను పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

దేశంలోని సున్నితమైన సైనిక పరికరాల ఫోటోలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేయవద్దని, అవి జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తాయని సైనిక ఔత్సాహికులను చైనా హెచ్చరించింది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. వియ్‌చాట్‌లో చైనా కౌంటర్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఈ హెచ్చరికను పోస్ట్ చేసింది. వందల మిలియన్ల మంది యూజర్లు ఉన్న వీబో వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సున్నితమైన సైనిక పరికరాల గురించి పెద్ద ఎత్తున సమాచారం వ్యాప్తి చెందుతుందనే ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపింది. తన బలగాలను చైనా వేగంగా ఆధునీకరిస్తున్నందున ఈ ఫోటోలు సాధారణ సైట్‌గా మారాయి.

'ఇది మంచి అభిరుచి.. కానీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. కొంతమంది ఔత్సాహికులు జాతీయ రక్షణకు సంబంధించిన సమాచారాన్ని చట్టవిరుద్ధంగా పొందడం, వాటిని ఇంటర్నెట్‌లో ప్రసారం చేయడం ద్వారా జాతీయ సైనిక భద్రతను తీవ్రంగా ప్రమాదంలో పడేస్తున్నారు' అని చైనా ప్రభుత్వ భద్రతా మంత్రిత్వ శాఖ వీచాట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది.

'సైనిక విమానాశ్ర యాలు, నౌకాశ్రయాలు, జాతీయ రక్షణ,సైనిక పారిశ్రామిక విభాగాలపై దృష్టి సారించి.. వారు నిర్దేశించిన మార్గాల్లో ప్రయాణించే ఫెర్రీలు లేదా విమానాలల్లో టెలిఫోటో లెన్స్‌లు లేదా డ్రోన్‌లతో రహస్యంగా ఫోటో తీశారు' గూఢచారి సంస్థ తెలిపింది. మొదటిసారి లేదా అప్పుడప్పుడు నేరస్థులు హెచ్చరికను మాత్రమే అందుకుంటారు కానీ నియమాన్ని ఉల్లంఘించి పునరావృతం చేసే వారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించబడుతుంది' అని ఏజెన్సీ స్పష్టం చేసింది. ఈ ఫోటోలు విమాన వాహక నౌకల వంటి సైనిక పరికరాలలో సాంకేతిక వివరాలను, పురోగతిని బహిర్గతం చేయగలవని.. పోరాట ప్రభావాన్ని విశ్లేషించడానికి ప్రత్యర్థి దళాలు ఉపయోగించవచ్చని హైలెట్ చేసింది. స్థావరాలు, సైనిక పరికరాల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా రక్షణ ప్రణాళికను ప్రభావితం చేస్తుంది అని పేర్కొంది.

సైనిక పరికరాలను రహస్యంగా చిత్రీకరించడానికి టెలిఫోటో లెన్స్‌లు, డ్రోన్‌ల వంటి ప్రొఫెషనల్ పరికరాలను ఉపయోగించిన నేరస్థులకు శిక్ష తప్పదని హెచ్చరించినట్టు నివేదిక తెలిపింది. 2021లో ఫుజియాన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను రహస్యంగా చిత్రీకరించిన ఓ వ్యక్తికి దేశ రహస్యాలను అక్రమంగా పొందారనే ఆరోపణలతో చైనా జైలు శిక్ష విధించింది.

# పొగమంచుతో హైవేపై రోడ్డు ప్రమాదం..

ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే స్థానికులు ఏం చేస్తారు. ఆ ప్రమాదానికి గురైన వాహనాల నుంచి గాయపడిన వారిని బయటికి తీసి.. ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడుతారు. ఘటనకు సంబంధించిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలియజేస్తారు. అయితే ఇక్కడ మాత్రం అంతా రివర్స్ అయింది. ఓ వైపు.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఆ వాహన డ్రైవర్ తీవ్ర దుఃఖంలో ఉండగా.. స్థానికులు మాత్రం అందులో నుంచి కోళ్లను ఎత్తుకెళ్లారు.

ఉత్తర భారతంలో చలి పులి భయపెడుతోంది. ఉదయం అయినా దట్టమైన పొగమంచు వీడటం లేదు. ఈ క్రమంలోనే రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఇవాళ ఉదయం కొన్ని వాహనాలు ఢీకొన్నాయి. అయితే ఈ వాహనాల్లో ఓ కోళ్ల వ్యాన్ కూడా ఉంది. అయితే ఓ వైపు ప్రమాదం జరిగి.. ఆ వాహనదారులు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా.. మరోవైపు.. స్థానికులు చేతివాటం ప్రదర్శించారు. వ్యాన్ నుంచి కోళ్లను ఎత్తుకెళ్లిపోయారు. వ్యాన్ డోర్లను పగలగొట్టి మరీ స్థానిక ప్రజలు కోళ్లను ఎత్తుకెళ్లడం తీవ్ర సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియోను అక్కడే ఉన్న ఓ వ్యక్తి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం పలు వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. అయితే ఆ వాహనాల్లో కోళ్ల లోడ్‌తో వెళ్తున్న ఓ ట్రక్కు కూడా ఉంది. అయితే అది గమనించిన వాహనదారులు, స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను తాళాలు పగలగొట్టి మరీ ఎత్తుకెళ్లడం సంచలనంగా మారింది. ఇక కొందరు అయితే ఒకేసారి నాలుగైదు కోళ్లను చేతిలో పట్టుకుని పారిపోయారు. మరికొందరు ఏకంగా సంచుల్లో వేసుకుని అక్కడి నుంచి జారుకున్నారు. అయితే అక్కడే ఉన్న ఆ ట్రక్కు డ్రైవర్.. తన వాహనం నుంచి కోళ్ల ఎత్తుకెళ్లద్దని వారికి విజ్ఞప్తి చేసినా.. ఎవరూ వినలేదు. అయితే ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఆగ్రా నుంచి కాస్గంజ్‌కు వెళ్తున్న ఓ కోళ్ల ట్రక్కు ఢిల్లీ సమీపంలోని జర్నా నాలా వద్ద దట్టమైన పొగమంచు కారణంగా ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో కోళ్లను తరలించే ట్రక్కు ఉంది. దాని డ్రైవర్ సునీల్ కుమార్ గాయపడగా.. తనను కాపాడాలని కేకలు వేశాడు. అయితే అది పట్టించుకోని స్థానికులు ఆ ట్రక్కులో ఉన్న కోళ్లను వాహనదారులు, స్థానికులు ఎగబడి మరీ ఎత్తుకెళ్లారు. అయితే రూ. 2. 5 లక్షల విలువ చేసే కోళ్లు ఉన్నాయని డ్రైవర్ సునీల్ కుమార్ తెలిపాడు. ఈ ఘటనతో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందని డ్రైవర్ వాపోయాడు. ఈ ఘటనతో సమీపంలో ఉన్న జేవార్ పోలీస్ స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

# కన్నడ వివాదం.. బెంగళూరులో ఉద్రిక్తత

కర్ణాటకలో మరోసారి కన్నడ భాష పరిరక్షణ ఉద్యమం తలెత్తింది. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్ల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడలోనే పేర్లు రాయాలని రాజధాని బెంగళూరులో కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు రెచ్చిపోయారు. నేమ్ బోర్డులను చించేసి.. హోటళ్లు, రెస్టారెంట్లు, దుకాణాలపై దాడులకు దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్ణాటకలో మరో వివాదం చెలరేగింది. అన్ని దుకాణాల ముందు ఉండే సైన్ బోర్డులపై కన్నడ భాషనే ఉపయోగించాలనే డిమాండ్ వెల్లువెత్తింది. ఈ క్రమంలోనే స్పందించిన బెంగళూరు కార్పొరేషన్.. అందరు దుకాణదారులకు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగా దుకాణాల ముందు ఉండే నేమ్ బోర్డులపై కన్నడ భాషలో పేర్లు రాయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కొందరు కన్నడ పరిరక్షణ సంఘాల నేతలు హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బోర్డులను ధ్వంసం చేయడం, తొలగించడం చేస్తున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని బెంగళూరు తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అన్ని దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు తమ సైన్ బోర్డుల్లో స్థానిక కన్నడ భాషనే ఉపయోగించాలని ఇటీవలే బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో బెంగళూరులో కన్నడ రక్షా వేదికకు చెందిన కార్యకర్తలు ఓ హోటల్‌ను ధ్వంసం చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. కన్నడ రక్షా వేదిక కార్యకర్తలను అడ్డుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వ తేదీలోగా బెంగళూరు నగరంలోని వాణిజ్య సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు.. తమ నేమ్ బోర్డులపై 60 శాతం కన్నడ భాషను ఉపయోగించాలని ఇటీవలె బృహత్ బెంగళూర్ మున్సిపాలిటీ పాలికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లేని పక్షం లో ఆ దుకాణం ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామ ని.. ఆపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుం టామని హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు ప్రస్తుత సీఎం సిద్ధ రామయ్య కన్నడ భాషను బాగా ప్రమోట్ చేసే వారు. కర్ణాటకలో నివసించేవారు ఎక్కువగా కన్నడ భాషను ఉపయోగించాలని కోరారు. కన్న డను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగం ఆరు నెలల్లోగా కన్నడ నేర్చుకోవాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఇక బెంగళూరు మెట్రో స్టేష న్లలో హిందీ పేర్లను టేప్‌తో కప్పి ఉంచడం గత కాం గ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగింది.

# దేశంలో 109 కి చేరిన జేఎన్ 1 వేరియంట్..



దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకూ తీవ్రంగా వ్యాప్తి చెందుతోంది. కొత్తగా దేశంలో 529 కొవిడ్ కేసులు బయటపడినట్లు కేంద్రం తెలిపింది. కరోనా ధాటికి మరో ముగ్గురు బలయ్యారు. ఇక జేఎన్ 1 వేరియంట్ కూడా దేశంలో వేగంగా విజృంభిస్తోంది. ఇప్పటికే దేశంలో 109 జేఎన్ 1 కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశంలో మొత్తం 109 జేఎన్ 1 సబ్ వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. మరోవైపు.. గత 24 గంటల్లో దేశంలో 529 కరోనా కేసులు వెలుగు చూసినట్లు తెలిపింది. కొవిడ్ బారిన పడి మరో ముగ్గురు మృత్యువాత పడినట్లు పేర్కొంది. ఈ కొత్త కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 4093 కి చేరినట్లు వివరించింది. ఇక కరోనాతో చనిపోయిన ముగ్గురిలో ఇద్దరు కర్ణాటకకు చెందిన వారు కాగా.. మరొకరు గుజరాత్‌కు చెందిన వారిగా గుర్తించారు.

కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 ఇప్పటివరకు దేశంలోని 7 రాష్ట్రాల్లో వెలుగుచూసింది. ప్రస్తుతం దేశంలో 109 కేసులకు పెరిగాయి. ఇందులో అత్యధికంగా గుజరాత్‌లో నమోదయ్యాయి. గుజరాత్‌లో జేఎన్ 1 వేరియంట్‌కు సంబంధించిన 34 కేసులు వెలుగు చూశాయి. ఇది కాకుండా గోవాలో 18, కర్ణాటకలో 8, మహారాష్ట్రలో 7, కేరళ 5, రాజస్థాన్ 5, తమిళనాడు 4, తెలంగాణ 2.. జేఎన్ 1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. ఇక కేరళలో గత 24 గంటల్లో 353 మంది రోగులు కరోనా బారిన పడ్డారు. అయితే కేరళలో ఒక్కరోజే 495 మంది రోగులు కోలుకోవడం ఉపశమనం కలిగి స్తోంది. గత 24 గంటల్లో కర్ణాటకలో 74 మందికి, తమిళనాడులో 14 మందికి, గుజరాత్‌లో 9 మందికి కరోనా వైరస్ సోకింది.

మరోవైపు కరోనా వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో తజాగా కర్ణాటక ప్రభుత్వం కొత్త సలహా జారీ చేసింది. దీని ప్రకారం ప్రస్తుతం కరోనా సోకిన వ్యక్తులు 7 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కరోనా సోకిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల ఆరా తీయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక బుధవారం ఉదయం 8 గంటల వరకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వివరాలు జారీ చేసింది. దేశంలో ఇప్పటివరకు మొత్తం 4.50 కోట్ల కరోనా కేసులు నమోదయ్యాయని.. మరణాల సంఖ్య 5,33,340 కి పెరిగింది.

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!











కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?

బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వాతా నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.

గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని బ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?

తేనె, నిమ్మరసం మాస్క్.. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.

గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.

బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మం సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి. ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.





## ఈ పాలు రోజూ తాగితే..









ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేరలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ. బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది. ఇది శరీర కణాలు ఫ్రీ రాడికల్స్ కారణంగా దెబ్బతినకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ మెరుగుపరుస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..









వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి. వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.

గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పుగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# డెకాయిట్ నిర్మాతపై సమంత ఎమోషనల్ పోస్ట్ రిలీజ్‌కు ముందే భారీ

అంచనాలను సొంతం చేసుకున్న డెకాయిట్ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

రిలీజ్‌కు ముందే భారీ అంచనాలను సొంతం చేసుకున్న డెకాయిట్ సినిమా ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కంటెంట్‌పై నమ్మకంతో రూపొందిన ఈ సినిమా, దేశీయంగానే కాకుండా ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా మంచి అడ్వాన్స్ బుకింగ్స్ నమోదు చేసుకుంటూ ట్రేడ్ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. జా క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా, ఓ వైపు కమర్షియల్ అంచనాలు పెంచుతుండగా, మరోవైపు భావోద్వేగ అనుబంధాలతో కూడిన కథనంగా కూడా నిలుస్తోంది. ఈ సినిమా చుట్టూ మరింత చర్చకు దారితీసిన అంశం స్టార్ హీరోయిన్ సమంత చేసిన ఎమోషనల్ పోస్ట్. డెకాయిట్ సినిమా నిర్మాత సుప్రియ యార్లగడ్డపై ఆమె వ్యక్తపరిచిన ఎమోషనల్ బాండింగ్ మూవీకి కొత్త హైప్‌ను తీసుకువచ్చింది. “నీ కష్టం, నీ పట్టుదల నాకు తెలుసు” అంటూ సుప్రియను ఉద్దేశిస్తూ సమంత తన పోస్ట్ లో పేర్కొనడం కేవలం ప్రమోషన్ కోసమే కాకుండా, ఒక నిజమైన గౌరవాన్ని ప్రతిబింబించింది. సుప్రియా యార్లగడ్డ ప్రయాణం కూడా ఈ సినిమా విజయకథలో ముఖ్య భాగంగా నిలుస్తోంది. తన తండ్రి స్థాపించిన జా క్రియేషన్స్ బ్యానర్‌ను మళ్లీ తెరపైకి తీసుకురావడం ద్వారా ఆమె ఒక ఉమెన్ ప్రొడ్యూసర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇండస్ట్రీలో మహిళలకు ఉన్న సవాళ్ల మధ్య, కంటెంట్‌పై నమ్మకంతో తీసుకున్న ఈ నిర్ణయం ఆమెను ప్రేరణాత్మక వ్యక్తిగా నిలబెడుతోంది. ఫ్యామిలీ లెగసీని కొనసాగిస్తూ కొత్త తరానికి అనుగుణంగా ప్రాజెక్ట్‌ను నిర్మించడం ఆమె విజన్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ఇక డాకోయిట్ కు వస్తున్న ఇండస్ట్రీ సపోర్ట్ కూడా విశేషమే. ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు ఈ సినిమాకు మద్దతు తెలపగా, ఇప్పుడు సమంత కూడా ఆ జాబితాలో చేరడం ఈ ప్రాజెక్ట్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచింది. ఒక సినిమా విడుదలకు ముందే ఇంత విస్తృత స్థాయిలో సపోర్ట్ రావడం అరుదైన విషయంగా చెప్పాలి. బజ్ విషయానికి వస్తే, రిలీజ్‌కు ముందే ఈ సినిమా రికార్డ్ స్థాయి క్రేజ్‌ను సంపాదించింది. అడ్వాన్స్ టికెట్ సేల్స్ మంచి స్థాయిలో ఉండటం, ఆడియన్స్‌లో ఉన్న ఆసక్తిని సూచిస్తోంది. ఇది కేవలం స్టార్ పవర్ వల్ల వచ్చినది కాకుండా, కంటెంట్‌పై ఉన్న నమ్మకం కారణమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ౘాశ్రీంశీ =ముు - రష్మిక.. దాన్ని లైఫ్ లో ఎప్పటికీ మర్చిపోలేరా? అడివి శేష్ మరోసారి కంటెంట్ డ్రివెన్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తన కెరీర్‌లో విభిన్నమైన కథల ఎంపికతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన, ఈ సినిమాతో మరో స్ట్రాంగ్ స్క్రిప్ట్‌ను అందిస్తారా అన్న ఆసక్తి నెలకొంది. పైగా మృణాల్ లాంటి టాలెంటెడ్ భామ హీరోయిన్‌గా ఉండటం కూడా ఈ సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మొత్తంగా చూస్తే, డెకాయిట్ కు ఇండస్ట్రీ సపోర్ట్ మరియు బాక్సాఫీస్ హైప్ కలిసి ఈ సినిమాను మస్ట్ వాచ్‌గా మార్చుతున్నాయి.





# కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం

డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించుకుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి (కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది.




# డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన

నటుడు నాని ప్రత్యేక అభినందనలు

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డెకాయిట్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, 'డెకాయిట్' ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియాడారు. 'డెకాయిట్' సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, 'డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది' అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద




# నటుడు ప్రభాస్ లెజెండ్



దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు

బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు.




# దసరాకు రిలీజ్ చేసేలా .. ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.




# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా' పాట ప్రోమో




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.